

'స్పందన' ఫిర్యాదులకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక పెద్ద పోస్ట్ ఆఫీస్, మద్దయిది వారి వీధి, గుడిపల్లి పాడు, నేతాజీ నగర్ ప్రాంతాలకు సంబంధించి "జగనన్నకు చెబుదాం", స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ నీలి రాఘవ, నగర పాలక సంస్థ ప్లానింగ్ అధి.కారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా ప్రారంభించనున్న "ఆడా" క్యాంటీన్ ఏర్పాటు కోసం స్థానిక వై.ఎమ్.సి.ఏ మైదానం తదితర ప్రాంతాల్లో స్థలాలను కమిషనర్ పరిశీలించారు.

క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న కమిషనర్

సుస్థిర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎం హరినారాయణన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్ ఎం. హరినారాయణన్‌ను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత శాఖ కార్య దర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై జిల్లాలో జరుగుచున్న ఫ్యామిలీ ఫిజీషి యన్ విధానం అమలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్ల లక్ష్య సాధన, మహిళా ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు తదితర అంశాలపై చేపట్టాలసిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఎస్.సి.డి./ సిడి సర్వేలో గుర్తించిన హైపర్ టెన్షన్, డయాబెటిస్ పేషంట్లను ఫ్యామిలీ డాక్టర్ విధానంలో డాక్టర్ తప్పక వైద్య చికిత్స అందించాల్సి ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్, డిపిఓ సుస్మిత రెడ్డి, డిఇఒ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన, హౌసింగ్ పిడి నాగరాజు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న కమిషనర్

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 34/1 గౌతమి నగర్ -1, 34/2 గౌతమి నగర్ -2 వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం తనిఖీ చేశారు. సచివాలయాలలోని తనిఖీ రిజిస్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టరుతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సచివాలయం సిబ్బందికి సూచించారు. సచివాలయాలలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవ పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లను సచివాలయ కార్య దర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల ద్వారా

లబ్ధిదారులకు నగదు జమ



చెక్కు విడుదల చేస్తున్న జెసి కూర్మనాథ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ద్వైవార్షిక మంజూరు కింద అర్హత కలిగిన 6,891 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా రూ. 9.08 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతా లకు జమ చేసినట్లు జాయింట్ కలెక్టరు ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్ర మాన్నిముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్డిఏ, మెప్మా పిడీలు సాంబశివా రెడ్డి, రవీంద్ర, డిడి సోషల్ వెల్ఫేర్ రమేష్, జిల్లా బిసివెల్ఫేర్ అధికారి వెంకటయ్య,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా దేవి, ద్వైవార్షిక నగదు మంజూరు లబ్ధి దారులు పాల్గొన్నారు. ద్వై వార్షిక నగదు మంజూరు కింద జిల్లాలోని 6,891 మందికి 9.08 కోట్ల రూపాయల మెగా చెక్కును, పింఛన్దారులకు పింఛన్ మంజూరు పత్రా న్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, లబ్ధి దారులకు అందచేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నవరత్నాల కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభ్యున్నతికి నవరత్నాల కార్యక్రమం క్రింద అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఏదైనా సాంకేతిక కారణాలు, ఇతరత్రా కారణాల వలన వివిధ సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు ద్వై వార్షిక నగదు మంజూరు కింద రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత లబ్ధిదారులకు వారి ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. అందులో భాగంగా జిల్లాలో అమ్మఒడి పథకం కింద 896 మందికి ఒక కోటి 34 లక్షల 40 వేల రూపాయలు, చేదోడు పథకం కింద 2506 మందికి 2 కోట్ల 50 లక్షల 60 వేలు, ఈబిసి నేస్తం కింద 617 మందికి 92.55 లక్షలు, మత్స్యకార భరోసా కింద 5 మందికి 50 వేలు, నేతన్న నేస్తం కింద 33 మందికి 7.92 లక్షలు, జగనన్న విద్యా దీవెన కింద 1557 మందికి 3 కోట్ల 3 లక్షల 29 వేల రూపాయలు, జగనన్న వసతి దీవెన కింద 1206 మందికి ఒక కోటి 13 లక్షల 86 వేలు, రైతు భరోసా కింద 71 మందికి 5.10 లక్షలు మొత్తం 6891 మంది లబ్ధిదారులకు రూ. 9.08 కోట్లు వారి ఖాతాల్లో నగదును జమచేస్తున్నట్లు తెలిపారు. ఇంకనూ అర్హత వుండి ఏ పథకం కింద లబ్ధి అందకపోతే దగ్గరలోని సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వివరించారు.

రీసర్వే పేరుతో

విలువైన భూములపై వైసిపి కన్ను

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు 'సోమిరెడ్డి'

సోమిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -పొదలకూరు

జగనన్న భూ రక్ష పథకాన్ని వైసిపి నాయకులు,అధికారులు భూభక్ష పథకంగా మార్చేశారని, రీ సర్వేపేరుతో విలువైన భూములపై కన్నేశారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని పార్లపల్లిలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు సోమిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రీ సర్వే పేరుతో నిజమైన అర్హులకు కొత్త సమస్యలు సష్టిస్తూ, విలువైన భూములపైన వైసిపి నాయకులు కన్నేశారన్నారు. విశాఖలో ఏ 2 విజయ్ సాయి రెడ్డి రూ. 300 కోట్లు భూమిని వారి కూతురి పేరును కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నా రన్నారు. రాష్ట్ర చరిత్రలో కోర్టులోని ఫైల్స్ కొట్టేసిన ఏకైక మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. 17 నెలలుగా లస్కర్లకు జీతాలు ఇవ్వకపోవడంతో సోమశిల లో 25 టిఎంసీల నీరు వృథా అయిం దన్నారు. టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు పెంచలరావు పార్లపల్లి గ్రామ నాయకులు సీతా రామయ్య , శ్రీనివాసులు, సర్పంచ్ గూడూరు ప్రసన్న ఉప సర్పంచ్ అన్నలూరు చెన్నకష్ణ నాయుడు, రాజారెడ్డి , చిన్నా, శ్రీనివాసులు ,రంగయ్య ,మధు, రమేష్ ,మనుబోలు టౌన్ అధ్యక్షుడు వెంకటరమణయ్య ,మండల నాయకులు బక్కయ్య నాయుడు, వెంకటరత్నం నాయుడు, భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఉన్నారు.

డిఎల్‌ఓగా ఖాదరవల్లి

నెల్లూరు : జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, టిబి కంట్రోల్ అధికారిగా డాక్టర్ షేక్ ఖాదరవల్లి గురు వారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్న వైద్యాధికారి. బదిలీపై జిల్లాకు వచ్చిన డాక్టర్ ఖాదరవల్లి మర్యాదపూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్యను కలిసి అనంతరం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, టిబి కంట్రోల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయా విభాగాలకు చెందిన సిబ్బంది వైద్యాధికారిని కలిసి అభినందనలు తెలిపారు.

వ్యవసాయ సర్వీసులకు జియోట్యాగింగ్

నెల్లూరు : ఎపిఎస్‌పిడిసిఎల్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జిఐఎస్ సర్వే(వ్యవసాయ విద్యుత్ సర్వీస్ ల ట్రాన్స్ఫార్మర్స్ మరియు లైన్స్ ను జియో ట్యాగింగ్ చేయడం) లో చాల వెనుకబడి ఉన్నామని రేపు నెల 15 వ తేదీ లోపల పూర్తి చేయాలని లేనిచో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈ బి. వెంకట సుబ్బయ్య అన్నారు. గురువారం విద్యుత్ భవన్‌లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ బి. వెంకటసుబ్బయ్య జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ , అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఈ.గారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కు చెపుతాం, స్పందన కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఏ అధికారి అయిన ఆలసత్వం చేస్తే తీవ్ర పరిమాణాలు వుంటాయని హెచ్చరించారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు

'స్వచ్ఛ సర్వేక్షణ్' బృందాలు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను కేటాయించేందుకు జాతీయ బందం నగరంలో పర్యటించింది. కేంద్ర స్వచ్ఛ సర్వేక్షన్ బందాలు గురువారం స్థానిక 21, 15, 16, 8 డివిజనుల్లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులలో వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రైను కాలువలు, డీ సిల్టేషన్ తదితర విభాగాల్లో డివిజనుల వారీగా సేకరించిన వివరాలను స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర వెబ్సైట్ కి ఆన్లైన్ లో అప్లోడ్ చేసి, సమాచారాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ విభాగంలో అప్డేట్ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ బందానికి ప్రజలంతా పూర్తి స్థాయిలో సహకరించి నగర పాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పారదర్శకంగా వారికి తెలియజేయాలని కోరారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం కోటకట్ట వీధిలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్కె మున్వర్ సుల్తానా డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని ఐద్వా నేతలు పరామర్శించారు. దేశంలో మహిళలు, పసిపిల్లలకి రక్షణ లేకుండా పోయిందన్నారు. మద్యం మత్తులో కామాంధులు ఏమి చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో ఉందన్నారు. ఈ ఘటనలకు కారణమవుతున్న మద్యాన్ని నియంత్రించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయకపోవడం దారుణమన్నారు. బాలికపై అత్యాచారం చేసిన కామాంధుడిని ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఐద్వా పట్టణ కార్యదర్శి ఎస్కే మల్లికా ,అస్మా, షాహిదా పాల్గొన్నారు.

డిగ్రీలో రెండో విడత ప్రవేశాలకు

28 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరుటిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో దశలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆగస్ట్ 28నుంచి ప్రారంభమౌతుం దని కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్ తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు మొదటి దశలో డిగ్రీ కోర్సుల్లో భర్తీ కాని సీట్లకు రెండో దశలో ప్రవేశం కల్పిస్తున్నారు. సెప్టెంబరు 11 ఆఖరు తేదీ అన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల కోసం 9440181727, 9440215588, 9440221228 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : 'ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం పేదల కోసం కందుకూరులో వద్ధులను, వికలాంగులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు ఫౌం డేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ పాల్గొన్నారు.

సచివాలయంలో చోరీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు మేజర్ పంచాయితీ బిట్-1 సచివాలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు పంచాయితీ కార్యదర్శి కె. శ్రీనివాసులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంలు సచి వాలయం మేడ పై భాగం నుంచి కిందికి దిగి ఈ చోరీకి పాల్పడ్డారని తెలిపారు. మూడు మానిటర్లు, మూడు సిపిఎస్, ఒక కీబోర్డ్, మూడు మౌసులు చోరీకి గురైటన్లు సెక్రెటరీ తెలిపారు. చోరీకి గురైన వాటి విలువ సుమారు రెండు లక్షలు వుంటుందని అయన తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జంపాని కుమార్ తెలిపారు.

'సోమిరెడ్డి' పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కొత్తకోడూరు వెంకటేశ్వర మత్స్యకార పట్టపు పాలెం కు చెందిన కొండూరు శ్రీనివాసులు గత 14వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అనంతరం చికిత్స పొందుతూ మతి చెందాడు. తెలుగుదేశం పార్టీకి చెందిన మత్స్యకార నేత ఆవుల మునిరత్నం నుంచి సమాచారం తెలుసుకొన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి వెంట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఊటుకూరు అవినాష్, మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షులు వీర బోయిన గంగాధర్, మాజీ ఎంపీటీసీ బైన బోయిన శ్రీనివాసులు, పామంజి వాసు, పామం జి. శ్రీరాములు, రవి, సూరి, కంజి సాయిరాం, భక్తాన్ని రామాంజ నేయులు, చెరుకూరు పరంధామయ్య, దువ్వూరు జానకిరామ్ రెడ్డి,మత్స్యకార నాయకులు ఉన్నారు.

'దిశ' పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రసూతి విభాగం సమీపంలో ఉన్న దిశ పోలీసు స్టేషన్‌ను గురువారం ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి సందర్శించారు. స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, కౌన్సెలింగ్ గది, సిబ్బంది పనితీరును, డ్యూటీల నియామకం, పలు పెండింగ్ కేసుల రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ స్టేషన్‌లోని రిసెప్షన్ విభాగంలో విధులు నిర్వహించే వారు ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడాలని, ఎంతో బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారి సమస్యను ఓపికతో ఆలకించి పోలీసుల పట్ల ప్రజలకు సదాభిప్రాయం కలిగే విధంగా వ్యవహరించాలన్నారు. అనంతరం దిశ పోలీసు స్టేషన్‌లో పెండింగ్ కేసులు పరిశీలించి, దర్యాప్తులో ఉన్న కేసులలో వత్తి నైపుణ్యతతో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు పూర్తి చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానము వినియోగించి నిందితులను అరెస్టు చేయాలన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

ఉప రవాణా కమిషనర్ శ్రీ చందర్ ఆదేశాల మేరకు రవాణా శాఖకు చెందిన మోటారు వాహనాల తనిఖీ అధికారులు గురువారం తెల్లవారుజామున వెంకటాచలం టోల్‌గేట్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారిని అదులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా చెన్నై నుండి కర్నూలుకు వెళ్తున్న వేగా ట్రావెల్స్ కాంట్రాక్ట్ క్యారేజీ బస్సును ఆపి తనిఖీ చేయగా సదరు డ్రైవర్ మద్యం సేవించి ఉండటాన్ని అధికారులు గుర్తించారు. మద్యం సేవించి ఉన్న డ్రైవర్ని అదుపులోకి తీసుకొని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సును ఆర్టీసీ డిపోలో అధికారులకు స్వాధీనం చేశారు. ఆ సమయంలో ప్రయా ణికులను దించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరో వాహనంలో వారిని కర్నూలు తరలించారు. తనిఖీల్లో వెంకటరమణ ట్రావెల్స్ తిరుపతి నుండి విజయవాడ వెళుతుండగా ఆపి తనిఖీ చేయగా తత్సం బంధితత్రైమాసిక పన్ను, పర్మిట్ లేకుండా ఉండటాన్ని గుర్తించి రూ. 1,23,000/- అపరాధరరుసుము, పెనాల్టీ విధించగా వెంటనే చెల్లించారు. కందుకూరు నుండి బెంగళూరు వెళ్తున్న రాజేశ్వరి ట్రావెల్స్ బస్సు నేషనల్ పర్మిట్ టాక్స్ కట్టకుండా తిరుగుతున్న కారణంగా రూ. 1,48,900/- అపరాధరసుము , పెనాల్టీ విధించారు.కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల్లో సరుకు రవాణా చేయుచుండగా దాదాపుగా 12 బస్సులపై అపరాధ రుసుం గా రూ. 1,20, 00లను రవాణాశాఖ అధికారులు విధించారు. మద్యం తాగి వాహనం నడిపే డ్రైవర్ల పై మోటర్ వాహనాల తనిఖీ అధికారులు కేసులు నమోదు చేయటం పట్ల ఉప రవాణా కమిషనర్ శ్రీ చందర్ అభినందనలు తెలిపారు.అధికారులు బాల మురళీకష్ణ, కార్తీక్ పవన్ కుమార్, పూర్ణచంద్ర రావు, స్వప్నిల్ కుమార్ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలు

జెండా ఊపి ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కందుకూరు : పారిశుధ్య పరిస్థితులను చక్కబెట్టి ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. గురువారం కందుకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలక్ట్రికల్ చెత్త సేకరణ ఆటోలను మహీధర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న కందుకూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో కషి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 చెత్త సేకరణ ఎలక్ట్రికల్ ఆటోలను అందజేసిందన్నారు. ఈ ఆటోల ద్వారా పట్టణంలోని చిన్నచిన్న గొందుల్లో సైతం ఇంటింటి చెత్త సేకరణ చేసి ప్రజలకు అంటు రోగాలు రాకుండా కాపాడేందుకు కషి చేస్తామన్నారు. మొత్తం 26 ఆటోలని ఇవ్వాలని కోరగా మొదటి దశలో పది ఇవ్వటం జరిగిందని మిగిలినవి కూడా త్వరలోనే ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఒక ఆటో ఖరీదు నాలుగు లక్షల రూపాయల వరకు ఉంటుందని ఈ ఆటోల ద్వారా చెత్త సేకరించడానికి మహిళా డ్రైవర్లను పెట్టాలనేది ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కోరికని ఆ విధంగా ప్రయత్నం ప్రారంభి స్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన పొగాకు వేలం

మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు రైతులకు ఈ సీజన్ కలిసొచ్చింది. వాతావరణం అనుకూలించి సకాలంలో వర్షాలు కురవడంతో పొగాకు ఉత్పత్తి గణనీయం గా పెరిగింది. మరోవైపు రైతుకు ప్రభుత్వ సహకారం తో అధిక పొగాకు ఉత్పత్తి మీద పెనాల్టీ లేకపోవడం వల్ల పెట్టుబడి కలిసివచ్చింది. ఈ సీజన్‌లో గతంలో ఎప్పుడూ లేనంతగా పొగాకు ధర పలికింది. 22-23 పంట కాలానికి సంబంధించి వేలం సోమవారం ముగిసింది. ఈ సీజన్లో 11.4 7 మిలియన్ అమ్మ కాలు జరిగాయి. 118 రోజుల వేలం జరగగా రూ218.05 సగటు ధర రావడం జరిగింది. వేలం ప్రారంభం నుంచి రైతులకు అనుకూలంగా ధరలు వచ్చాయి. అంతర్జాతీయ విపణిలో పొగాకు నకు మంచి డిమాండ్ ఉండటం వలన వ్యాపారులు పోటీపడి ధరలు పెంచారు. పొగాకు ధరలు అనుకూలంగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. పొగాకు రైతులు పొగాకు ఉత్పత్తి నియంత్రించుకోవాలని తద్వారా డిమాండును కొనసాగించాలన్నారు. లేకపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది అని తెలిపారు. నాణ్యమైన పొగాకు ను తక్కువ పరిమాణంలో ఉత్పత్తి చేసుకోవాలని ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ఉండాలని దీనికి బోర్డు సహకారం అందిస్తుందన్నారు. పొగాకు బోర్డు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అద్దంకి శ్రీధర్ బాబు , సెక్రెటరీ దీవి వేణుగోపాల్ , లక్ష్మణ రావు ముఖ్య అతిథులుగా పాల్గొనారు. పొగాకు బోర్డు రెండవ వేలం కేంద్రం నిర్వహణా ధికారి వ సిబ్బంది, పొగాకు రైతు సంఘం నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కార్యలయం వద్ద గురువారం మున్సిపల్ కార్మికుల నిరసన చేపట్టారు. ఈ నెల 24న చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా పోలీసులు నోటీసులిచ్చి కార్మికులను అడ్డుకున్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నానుద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల్ని భయభ్రాంతులను చేయటం సరైన చర్య కాదన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలిచేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు శేషమ్మ మాట్లాడుతూ పిఎఫ్ డబ్బులు తాము తీసుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రవణమ్మ యూనియన్ నాయకులు రూబేనమ్మ , సుబ్బులమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : సెప్టెంబర్ 9న గుంటూరు కాసు బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో జరిగే యానాదుల రాజకీయ బేరి లక్ష మంది యానాదులతో జరుగుతున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య , ప్రకాశం జిల్లా అధ్యక్షులు కొమరగిరి మాలాద్రి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చేవూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : చేవూరు రామ దూత ఆశ్రమం పాఠశాలలో డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు గురువారం తనిఖీ లు నిర్వహించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించా లన్నారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా చేయాలన్నారు .విద్యార్థులకి నాణ్యమైన విద్య బోధించాలని ఆయన అన్నారు .అనంతరం స్థానిక ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఎంఇఓ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార యత్నం కేసులో

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం కోట కట్ట వీధిలో నివాసముంటున్న ఐదేళ్ల బాలికపై 60 ఏళ్ల వద్ధుడు అత్యాచార యత్నానికి యత్నించినట్లు కందు కూరు డిఎస్‌పి రామచంద్ర చెప్పారు. గురువారం రాత్రి డిఎస్‌పి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రామచంద్ర మాట్లాడుతూ కోటకట్ట వీధికి ఐదేళ్ల బాలిక రెండో తరగతి చదువుతోంది. ఈనెల 23వ తేదీ ఉదయం బాలికను ఆమె అమమ్మ స్కూలుకు పంపి ఆమె అంగన్‌వాడీ స్కూలుకు వెళ్లింది. సాయంత్రం 4 గంటలకు ఇంటికి వచ్చిన తర్వాత మనమరాలు పొట్ట కింద నొప్పిగా ఉందని చెప్పింది. గౌసియా పరిశీలించగా బాధ్యత బాలిక కు రక్తం వస్తూ ఉండ టంతో ప్రశ్నించగా మస్తావలి అనే వద్ధుడు చాక్లెట్ కొనిస్తానని చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లాడని తెలిపింది. దీంతో వెంటనే కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్ఐ షేక్ హఫీజ్ భాష కేసు నమోదు చేశారు .కేసును విచారించారు. బాలిక పైఅత్యాచారానికి ప్రయత్నించినట్లుగా తేలింది. దీంతో కేసు నమోదు చేసి గురువారం మస్తాన్‌వలిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. సిఐ షేక్ నఫీస్ భాషా ఎస్ఐ హఫీజ్‌భాష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి రామచంద్ర

'ఇస్రో' శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

తోటపల్లిగూడూరు : భారత దేశ శాస్త్రవేత్తలు సాధించిన ఈ విజయం ప్రపంచానికే ఆదర్శమని టిడిపి నాయకులు, తిరుపతి పార్లమెంట్ టీడీపీ కమిటీ కార్యదర్శి కొణతం రఘుబాబు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. చంద్రయాన్-3 విజయ వంతంగా ప్రయోగించి చంద్రుడిపై ఉన్న ఆసక్తికర అంశాలను మానవాళికి అందించడంలో ఇస్రో శాస్త్రవేత్తలు ముందంజ వేశారని కొనియాడారు.

నాడు-నేడు పనులు త్వరగా చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న మనబడి నాడు- నేడు -2 పనులను ప్రధాన ఉపాధ్యాయులు వేగవంతంగా పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జగనన్న మనబడి నాడు నేడు ఫేస్ 2 పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సచివాలయ ఇంజినీరింగ్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మనబడి నాడు- నేడు ఫేస్- 2 పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా ఈనెల 14, 16వ తేదీలలో రివాల్వింగ్ ఫండ్ ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. రేపటి లోగా ఎలక్ట్రికల్ ఐటమ్స్ ఏవైనా ఉంటే అవి కంప్యూటర్లో ఎస్‌టి ఎంఎస్ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తిచేస్తూ పూర్తయిన పనుల బిల్స్ త్వరితగతిన అప్లోడ్ చేయాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. మహేంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఓ

ప్రజల చూపంతా వైసిపి వైపే

ప్రజాశక్తి-సీతారామపురం

రాష్ట్రంలో ప్రజలందరూ వైసీపీ వైపు మొగ్గుచూపి 2024 ఎన్నికల్లో మరోసారి వైసీపీకి అధికారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దేవమ్మ చెరువు పంచాయతీలో కొంతమంది టిడిపి కుటుంబాలు మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరాయి. టిడిపి శ్రేణులకు మేకపాటి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మత, పార్టీలు అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది అందించారు. ప్రతి పథకం పారదర్శకంగా ప్రజలకు చేరుతుండడంతో ప్రజలందరూ వైసిపి పాలనవైపు ఆకర్షితులై రాష్ట్రమంతటా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జేజేలు కొడుతున్నారన్నారు. ఎన్నికల దగ్గర పడే కొద్ది రాష్ట్రంలో టిడిపి కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. జీవితకాలం ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి వైసిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వైసిపిని బలోపేతం చేసి రాబోయే ఎన్నికలలో ఇతర పార్టీలకు డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్లను అందించారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, వైస్ ఎంపీపీ బసిరెడ్డి కష్టారెడ్డి, అయ్యవారి పల్లె సర్పంచ్ చింతల బోయిన దుర్గయ్య యాదవ్, ఉప సర్పంచ్ లకిడి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

చంద్రబాబును సిఎం చేయడమే ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి

తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను విస్తృత పర్యటనలో మాజీ జెడ్పి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి. చెంచలబాబు యాదవ్ చేపట్టారు. గురువారం మండల పరిధిలోని తిరుమలపురం పంచాయతీలో మహాశక్తి కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలాపురం ఎస్టీ కాలనీ పర్యటించి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన వివరించామన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ప్రజలు విసిగి వేసారిపోయారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి కుటుంబానికీ ఎంతమంది చదువుకున్న ప్రతి ఒక్కరికి రూ.15వేలు మహిళా సాధికారత చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం టిడిపితోనే లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు గ్రామస్తులు అపూర్వ స్వాగతం ఆదరణ వెల్లువెత్తుతు న్నాయన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ బయన్న, ఓబుల్ రెడ్డి, షేక్ రియాజ్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు అరుణమ్మ, మాజీ జెడ్పిటిసి జ్యోతి, మా బాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెంచల్‌బాబు యాదవ్

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని ఎస్‌టి కాలనీకి చెందిన సవరం మాల్యాద్రి అదే కాలనీలోని ఓ బాలిక పై మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసుల ఫిర్యాదుమేరకు.. ఎస్‌టి కాలనీకి చెందిన ఆరేళ్ల పాపను అదే కాలనీకి చెందిన సవరం మాల్యాద్రి మాయమాటలు చెప్పి రోడ్డు పక్కనున్న మారుమూల స్థలానికి తీసుకెళ్లాడు. అక్కడ పాపపై అత్యాచారం చేశాడు. దీంతో పాప ఏడుస్తూ ఇంటికి వచ్చింది. పాప తల్లిదండ్రులు వెంటనే పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. పోలీసులు పాపను ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. వైద్య పరీక్షలు అనంతరం కేసు నమోదు చేశారు. కావలి డిఎస్‌పి వెంకటరమణ సంఘటనా స్థలానికి చేరుకొని ఓ చిల్లర దుకాణం, కల్లు దుకాణంలో విచారించారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. డిఎస్‌పి వెంట ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్‌ఐ విజయ్ శ్రీనివాస్, దుత్తలూరు ఎస్‌ఐ ప్రభాకర్‌లు ఉన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి

ఫారెస్ట్ భూమి అన్యాక్రాంతం..!

ప్రజాశక్తి-దగదర్తి:

రిజర్వ్‌డు ఫారెస్ట్ సర్వేనెంబర్ 207 భూమి అన్యాక్రాంతమవుతుంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వివరాలమేరకు.. మండలంలోని కాట్రాయపాడు సంబంధించిన రిజర్వ్ ఫారెస్ట్ భూములను అధికార పార్టీ ప్రజా ప్రతినిధి "నన్నెవరూ ఆపేదని ఉద్దేశంతోనే నేనున్న చూసుకుంటా నీకేం కాదు" అంటూ ఫారెస్ట్ భూములను స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాట్రాయపాడులోని సుమారు 100 ఎకరాలపైగా ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకున్నారని ఫారెస్ట్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫారెస్ట్‌కు సంబంధించిన భూమి మాది అంటూ అడ్డుకోవడం తప్ప దానిని కాపాడుకోలేకపోతున్నారని తీవ్ర విమర్శలు వెలివేస్తున్నాయి. గూడు లేని ప్రజలకు నివాస స్థలాలు ఇచ్చేందుకు దగదర్తికి కూత వేటు దూరంలో రెవెన్యూ స్థలంలో జగనన్న లేఅవుట్ లో ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ భూమి ఫారెస్ట్ అంటూ కోర్టు తలుపులను కొట్టారు. ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురవుతున్న అధికారులు చూసీ చూడనట్లు పోతున్నారే గాని ఎక్కడ కూడా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు దష్టి సారించి ఫారెస్ట్ భూమిని కాపాడాలని కోరుతున్నారు. ఉత్తరక్రియలకు మేకపాటి హాజరు

సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

ప్రజాశక్తి-కావలి రూరల్

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చలో విజయవాడ పిలుపునివ్వగా ఆ కార్యక్రమానికి వెళ్లకుండా కార్మికులకు పోలీసులు ముందస్తు నోటీసులిచ్చారు. దీంతో నిరసనగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్ కూరగాయలు మార్కెట్ శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నందున ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి తెలియ చేయాలన్నారు. దీంతో చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నివ్వగా ఆ కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని కార్మికులకు పోలీసుల ద్వారా ముందస్తు నోటీసులు ఇప్పించడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. మహిళల కార్మికులకు కూడా నోటీసులు ఇచ్చి రకరకాలుగా బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. న్యాయం అడిగేందుకు రాజధానికి వెళ్తుంటే కార్మికులను ఇలా భయభ్రాంతులకు గురి చేయడం వెళ్లకుండా చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. ఇదేనా కార్మిక ప్రజల ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తుంటే ఆ పోరాటాలను అణిచివేయాలని చూసిన ప్రభుత్వాలు ఏవి కూడా మనుగడలో లేవని ప్రశ్నించే గొంతును నొక్కి వేయాలని చూడడం చాలా దుర్మార్గమన్నారు. ఈ ఆలోచనలు ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని వెంటనే అమలు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. డైలీ కార్మికులను అవుట్సోర్సింగ్ లో చేర్చుకోవాలని, క్లప్ డ్రైవర్లకు రూ.18500 వేతనం ఇవ్వాలని, ఆక్వాస్ విధానాన్ని రద్దు చేయాలని మున్సిపల్ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, ఇంకా వారికున్న సమస్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి మధుసూదన్ రావు, తలపల రత్నం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శిలు తురక సీనయ్య, బిడదల మహేష్, నాయకులు ఒంగోలు రమేషు, కావలి బాబు, పరుశు జేమ్స్, క్రాంతి కుమార్ ,మహిళా నాయకులు పల్లిపాటి అనిత, పరుస చిన్నమ్మ ,లేటు రాజ్యలక్ష్మి, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

అప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలు

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేళాపాళా లేకుండా గంటల కొద్ది అప్రకటిత కరెంటు కోతలు విధిస్తుంది. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గంటల కొద్ది కరెంటు కోతలు విధిస్తున్నారు. అదికూడా రాత్రి పూట గంటల కొద్ది కరెంటు కోతలు విదిస్తున్నందువలన, ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతం. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంటు కోతలు విధిస్తుండడంతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యుత్ కోతలు కారణంగా ఆక్వా రైతులు రొయ్యలను కాపాడుకోవడం కోసం, జనరేటర్లు ఉపయోగించాల్సి వస్తుంది. దీని వలన ప్రతి రైతు పై ప్రతి రోజూ రెండు వేల నుంచి మూడు వేలు అదనపు భారం పడుతుంది. ఎండా కాలంలో కరెంటు కోతలు ఉండటం చూశామన్నారు. వర్షా కాలంలో కరెంటు కోతలు ఉండటం వైసిపి ప్రభుత్వం లోనే చూస్తున్నాం. గతంలో 2014 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉండి, ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. రోజుకు ఆరు నుండి ఎనిమిది గంటలు కోతలు ఉండేది. పరిశ్రమలకు సైతం వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఉండేది. అటువంటి సమయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే రాష్ట్రంలో కరెంటు కోతలు లేకుండా చేశారు. అంతే కాకుండా రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా చంద్రబాబు హయాంలో కరెంటు కోతలు లేవు విద్యుత్ ఛార్జీలు బాదుడు లేదు. విద్యుత్ లో మిగులు రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ నేడు జగన్ మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో విద్యుత్ లోటు ఏర్పడి ఏడా పెడా కోతలు విధిస్తున్నారు మరో వైపు ఏడా పెడా విద్యుత్ ఛార్జీలు పెంచారు. జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యమైంది. చంద్రబాబు నాయుడు సమర్థతకు, జగన్ మోహన్ రెడ్డి సమర్థతకు రాష్ట్రంలోని విద్యుత్ రంగం చక్కని నిదర్శనం. ఈ వాస్తవాన్ని ప్రజలు అందరూ గమనించాలి. ప్రభుత్వం వెంటనే అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తి వేసి ప్రజలను రైతులను ఆదుకోవాలి. కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు జోనాదుల రవికుమార్, కలికి సత్యానారాయణ రెడ్డి, ఇంటూరు విజయ్ బుదవరపు శివకుమార్, కుక్కెం గోపాల్, సజ్జా అశోక్, కంటేపల్లి రవీంద్ర, వల్లేపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి

భూమి పూజ

ప్రజాశక్తి దగదర్తి

మండలంలోని చెన్నూరు పంచాయతీలో బల్కు మిల్క్ చిల్లింగ్ సెంటర్ విలేజి హెల్త్ క్లినిక్ నూతన భవనాలకు భూమి పూజను రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డు డైరెక్టర్ పి అనిల్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నోరును అభివద్ధి పథంలో నడపడమే తన లక్ష్యమని కొనియాడారు. చెన్నూరులో ప్రభుత్వ భవ నాలన్నీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలనాన్ని నినాదంతో ప్రతి పంచాయతీలో ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల ఆదిశేషయ్య, వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూరు బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్‌బీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంకు చెందిన"ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీ,ని నూర్ బాషా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.ఎస్. బాజీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్‌బీ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యక్షులు ఎస్.ఎస్. బాజీ తనను రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి సంఘానికి మంచి పేరు తెస్తానని తెలిపారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 102/2018
Between:
కర్రి బుల్లి మోహనరెడ్డి ...Plaintiff / వాది
మరియు
వాటంబేటి స్వరూప వగైరా
...Defendants / ప్రతివాదులు
D2 : **వాటంబేటి జ్యోతి,** D/o. రాయప్ప,
వయస్సు 47 సంులు,
M.P.H.A. (F) P.H.C.,
Mahammadapuram Village,
Podalakuru Mandal, Nellore District.
(Sri Potti Sriramulu Nellore District)
పై నెంబరు కేసులో వాది మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు కేసు **ది. 18-10-2023కి** మీకు నోటీసు నిమిత్తం వాయిదా ఉన్నది. పై కేసులో వేలకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో మీరు **ది. 18-10-2023న ఉదయం గం. 10-30 నిులకు** హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.
V.L. నారాయణ రెడ్డి
అడ్వకేట్, అనపర్తి - 533342.
సెల్: 98669 52024
89191 34333
అనపర్తి
ది.24-8-2023

In the Court of the III Addl. District Judge, Nellore
E.P.No. 1074 / 2022
A.C.P. (C.B.) No. 17 / 2021
M/s. CITI Bank, N.A., Rep.by its Authorized Signatory-cum Power Of Attorney B.R. Babu, Chennai ... D.H.R.
Vs
1. **M/s. Karthik Constructions,** Rep. by its Proprietor Naidu Mallikarjuna Rao
2. **Naidu Suhasini** ... J.D.R.s.,
Notice to JDR No.1
M/s. Karthik Constructions, Rep.by its Proprietor, Naidu Mallikarjuna Rao, S/o Rajendra Prasad, R/at D.No.27-8-310, 3rd Flag Centre, N.T.R. Nagar, Nellore City.
పై నెంబరు కేసులో డిక్రీ హోల్డర్ మీ మీద పై వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో రూల్ 54 నోటీసు నిమిత్తం **తే5-9-2023ది** న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
సజ్జల శ్రీరాములు, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge, Nellore
O.S.No. 211 / 2018
1. **Pamuru Raghunath Reddy**
2. **Yeluru Ranga Reddy** - Plaintiffs
Vs
1. **V.R. Meganathan**
and 5 others - Defendants
Notice to 5th Defendant
Pamuru Satish Reddy,
S/o Late **Chandra Sekhar Reddy,**
Contractor, R/o Rajaramani Enclave,
Flat No.301, Saraswathi Nagar,
Beside Magunta Layout, Under Bridge,
(Right Side), Nellore Town.
పై నెంబరు కేసులో వాదులు మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే14-9-2023ది** న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
రామిరెడ్డి రోజారెడ్డి
వాదుల తరపు న్యాయవాది, నెల్లూరు.

చంద్రయాన్3 సక్సెస్‌పై ర్యాలీ

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి చంద్రయాన్ 3 చంద్రుడు పై విజయవంతంగా తిరిగి చరిత్ర సష్టించిన సందర్భంగా కలిగిరి న్యూ ఇన్ఫాంట్ జీసస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ డి, విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం కలిగిరమ్మ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్రవేత్తలు మరిన్ని ప్రయోగాలు చేసి ప్రపంచ పటంలో దేశానికి ప్రముఖ స్థానం కల్పించాలని హెడ్మాస్టర్ చిరంజీవి తెలిపారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్

ప్రజాశక్తి-కావలి

చంద్రయాన్ -3విజయోత్సవ సభ గురువారం జవహర్ భారతి డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో శంకరన్ హాల్,లో నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆర్. మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత సైంటిస్టుల ఎడతెగని శ్రమవల్ల చంద్రయాన్3. విజయవంతమైందన్నారు. వారందరికీ కళాశాల తరుపున కతజ్ఞతాభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ "సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ చంద్రయాన్.1, చంద్రయాన్.2,ల వైఫల్యం, తరువాత చంద్రయాన్.3 విజయవంతం వివరాలను వివరించారు. వీడియో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, రెక్టర్ డి. వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల కరోస్పాండెంట్, వి.సుధాకరరెడ్డి, తమ హార్దిక అభినందనలు తెలిపారు.

గడప గడప కార్యక్రమంలో ఎంఎల్‌ఎ

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కావలి

"గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 170వ రోజు గత 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. వద్ధులను గౌరవిస్తూ, గహస్తులను అభిమానంగా పలుకరిస్తూ, చంకలో బిడ్డలను అతి లాఘవంగా చేతుల్లోకి తీసుకుంటూ, ప్రతి ఒక్కరి అభిమానం పొందుతూ రామిరెడ్డి కార్యక్రమం సాగింది. పలువురు ఆయనకు శాలువాలు కప్పుతూ, హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో 31వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి టి. ప్రభాకర్ చౌదరి, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, కుందుర్తి శ్రీనివాసులు, నాగేశ్వరమ్మ, షాహుల్ హమీద్, కనుపర్తి రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు (జి.వి.), పుల్లా శ్రీనివాసులు రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, మున్సిపల్ కమిషనర్ కిరణ్, మెప్మా, సచివాలయ, పోలీసు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

ఎండనక వాననక రేయనక పగలనక నిత్యం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలతో తిరుగుతున్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి తిరుగుతున్నారు. గురువారం సేద తీర్చుకోవడం ప్రతి ఒక్కరిని భాదాతాప్తులను చేసింది. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యస్వామి ఆరాధన

ప్రజాశక్తి-సంగం: స్థానిక వెంకయ్య స్వామి ఆలయాలలో వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. స్వామివారినీ విశేష పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు సచివాలయాలను గురువారం ఎంపీడీఓ శ్రీదేవి తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆనంతరం నిర్మాణంలోని తిమ్మారెడ్డిపల్లి వేంపాడు సచివాలయం రైతు భరోసా కేంద్రం జగనన్న కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులు పట్ల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో సమస్యల పరిష్కారంకు ప్రతి ఒక్క ఉద్యోగి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి తిరునాళ్లు ప్రారంభం

ప్రజాశక్తి- మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామంలో వెలసిన శ్రీ ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్లు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. తిరునాళ్ల లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ,లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం తదితర పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు, సామవేద శిరోమణి మురళి కష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమాలకు ఉభయు కర్తలుగా వేమన చెంచురత్నం, వారి కుమారులు వ్యవహరించారు.

వరుస చోరీల పై భయాందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

చిల్లర దుకాణంలో చోరీ మరవక ముందే మరో దుకాణంలో చోరీ జరగడంపై దుకాణ యాజమానులు భయాందోళన చెందుతున్నారు. గురువారం పట్టణంలోని మసీద్ కాంప్లెక్స్ లో ఆయిల్ దుకాణం యజమాని సందాని తమ గోడౌన్‌లో నిల్వ ఉన్న 200 లీటర్ల ఆయిల్ చోరీకి గురైనట్లు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. చిల్లర దుకాణంలో చోరీ మరవక ముందే మరొక చోరీ జరగడంపై పట్టణ దుకాణ యాజమానులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది అల్లరి మూకల వల్ల ఇలాంటి చోరీలు నిత్యం జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా వరుస చోరీలకు పాల్పడకుండా పోలీసులు నిఘా ఉంచి వారిని కఠినంగా శిక్షించాలని దుకాణ యాజమానులు స్థానికులు కోరారు.

రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సంగం

స్థానిక సచివాలయం -3 ను తహశీల్దార్ నాగరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయంలోని రికార్డులు పరిశీలించి సంక్షేమ పథకాల అమలు తీరు గురించి సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. అదేవిధంగా సచివాలయంలో ఆధార్ పనితీరు గురించి ఆరా తీసి తప్పనిసరిగా ఆధార్ సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాలేస్తున్న ఎంఎల్‌ఎ

ఉత్తర క్రియలకు ఎంఎల్‌ఎ హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం ఉత్తరక్రియల కార్యక్ మాలకు హాజరయ్యారు. ఆత్మకూరు మండలం, వెన్నవాడ మాజీ సర్పంచ్ చల్లగొండ్ల నరసమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.